మానవతావాది పొత్తూరి వేంకటేశ్వరరావు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ప్రసిద్ధ సంపాదకులు పొత్తూరి వేంకటేశ్వరరావు నాల్గవ వర్ధంతిని మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లుంబిని పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా లుంబి ని పాఠశాల డైరెక్టర్ కె.లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి బాసటగా నిలిచిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఉద్యమ భావజాలం గల పొత్తూరి నిరంతరం సమాజం కోసం అనేక సంపాదకీయాలు, వ్యాసాలు రాసి ప్రజలను జాగృతం చేశారన్నారు. పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఎందరో అమరుల త్యాగాలను కీర్తిస్తూ పాలమూరు జిల్లా నుంచి కవులు రాసిన అమరం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారన్నారు. అనేకసార్లు ప్రభుత్వానికి, ఉద్యమకారులకు సంధి జరిపిన మానవతావాదిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జలాలుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

బుధవారం | మార్చి 06, 2024 | www.navatelangana.com

తిరుమలాపూర్‌లో శివ స్వాముల ఇరుముడి



రాజాపూర్: మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో పరమశివుని భక్తులు శివమాల ధరించి వారి యొక్క పవిత్రమైన పూజ లు దాదాపు 40 రోజులుగా నిర్వహించుకుని ఈ రోజు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందరూ కలిసి 10 వేలు స్వాముల సన్నిధిలో ఖర్చుల నిమిత్తం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పి యాదయ్య, సీనియర్ నాయకులు బచ్చిరెడ్డి, మండల వైస్ జనరల్ సెక్రెటరీ చుక్క నర్సింహులు, గ్రామ అధ్యక్షులు కే సత్యనారాయణ గౌడ్, గ్రామ ఉపాధ్యక్షులు లింగం, మాజీ ఉపసర్పంచ్ రాజు, యూత్ కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కోఆర్డీనేటర్ చింతకింది కృష్ణ, యువ నాయకులు మేకల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమేష్, గ్రామయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్, పి చంద్రయ్య, పోలేపల్లి నరేష్, కే నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దీవెన సభకు తరలిరండి

- మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ

నవతెలంగాణ - మదనాపురం



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని ఎంవీఎస్ కాలేజి గ్రౌండ్లో బుధ వారం కాంగ్రెస్ పార్టీ ప్రజా దీవెన భారీ బహిరంగ సభ ఉంటున్నట్లు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాటాడారు. సభకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వా నితులు చల్లా వంశీ చందర్‌రెడ్డి, మహ బూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యేలు జి. మధు సూదన్ రెడ్డితో పాటు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరవుతున్నా రన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజానీకం,యువత, మహిళలు అధిక సంఖ్యలో హాజరై ప్రజా దీవెన సభను విజయవంతం చెయాలని ఆయన కోరారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి : సీఐటీయూ

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి జిల్లా కేంద్రానికి వస్తున్న రేవంత్ రెడ్డి గారు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఒక ప్రకటనలు జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. జిల్లా కమిటీ మంగళవారం ఒక పత్రిక విడుదల చేస్తూ జిల్లాలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు .బుధవారం సొంత జిల్లా కు ముఖ్యమంత్రి మొదటిసారిగా రావడాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ హర్షిస్తుందని. జిల్లాలోని కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం సొంత జిల్లా బిడ్డగా పరిష్కారానికి కృషి చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా గ్రామపంచాయతీ కార్మికులకు గత ఏడు నెలలుగా జీతాలు బకాయి ఉన్నాయని. జిల్లాలో ఇసుక కొరత మూలంగా నిర్మాణ రంగంలోని 54 రకాల కార్మికులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. గత నాలుగు నెలలుగా ఇసుక సమస్యను కొరతను సృష్టించారని తక్షణమే ఆన్లైన్ టెండర్లను వేసి ఇసుక సరఫరాకు అనుమతించాలని. జిల్లాలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు, వివోఏలకు, 104 కార్మికులకు, ఆశాలకు జీతాలు తక్షణం విడుదల చేయాలని. భవన నిర్మాణ రంగంలోని వేలాది క్లైములు పెండింగ్లో ఉన్నాయని, తక్షణమే వాటిని పరిష్కరించి కార్మికుల ఖాతాలో డబ్బులు చెల్లించాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టో లోని కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు వర్ధగాలన్నలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు

విద్యార్థులు చదువు, క్రీడల్లో రాణించాలి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్
- విద్యార్థులను చైర్మన్ అభినంధనలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. బెల్ట్ లు పొందిన విద్యార్థులను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ తన నివాసంలో అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. విద్యార్థులు నిరంతరం కరాటే మార్షల్ ఆర్ట్స్ ను ప్రాక్టీస్ చేయాలని సూచించారు. మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్ స్కూల్ ఆవరణలో ప్రత్యేక కరాటే శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. కింగ్ షోటోకాన్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి కరాటి పోటీల్లో ప్రతిభ కనబరచి పథకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో డబుల్ ప్రమోషన్ లో చాంద్ పాషా, హఫ్సా బేగం, ఆయేషా బేగం, మహమ్మద్ అబ్దుల్ అజీజ్, మేహ్విష్ ఖాన్ లు బెల్టులు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ చెన్న వీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫిక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం సహకారం లేనిదే రాష్ట్ర అభివృద్ధి చెందదు.

- ప్రధాని మోదీ 9 ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల అభివృద్ధి నిధులు
- బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్


నవ తెలంగాణ మహబూబ్ నగర్

కేంద్రం సహకారం లేనిదే రాష్ట్రం అభివృద్ధి చెందాలని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అణగారిన వర్గాలకు సామాజిక భద్రత కోసం కేంద్రంలోని నడి నరేంద్ర మోడీ ప్రభుత్వం పీఎం జంధన్ యోజన, పిఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవన్ జ్యోతి బీమాయోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం సానిధి యోజన, ఆయుష్మాన్ భారత్ లో భాగంగా ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలో 75.75 లక్షలకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ చేశామని తెలిపారు.లక్ష్యం గొప్పది దాని సాధించే ప్రయత్నంలో ఆలస్యం కావచ్చు కానీ అంతిమంగా తెలంగాణ బీజేపీ రావడం ఖాయం అన్నారు. అలానే నల్లధనం వెనక్కి తెచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సంకల్పంతో ముందుకు పోతుందా లేదా అన్నది ప్రజలే చూడాలని తెలిపారు.అంతిమంగా ప్రభుత్వం సుపరిపాలన అందించాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడకుల బాలరాజ్, జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు క్రిస్టియన్ నాయక్ ,కృష్ణవర్ధన్ రెడ్డి ,పి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, బుచ్చిరెడ్డి ,అంజయ్య, చిన్న వీరయ్య, నారాయణ యాదవ్, కే. సతీష్ కుమార్, మఠం మైరునాథ్ తదితరులు పాల్గొన్నారు.



నేడు పాలమూరుకు రేవంత్‌రెడ్డి

- ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉమ్మడి జిల్లాకు రెండోసారి
- విద్యారంగంపై ప్రత్యేక దృష్టి
- కొడంగల్ తరహాలో వరహాల కురిపించే అవకాశం
- రుణమాఫి, నిరుద్యోగులకు ఫించనుపై ఆశలు



నవతెలంగాణ-మమబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండోసారి సిఎం రేవంత్‌రెడ్డి జిల్లా కేంద్రానికి రానున్నారు. మొదట సొంత నియోజక వర్గమైన కొడంగల్ నియోజకవర్గం కోస్గీ మండల కేంద్రంలో భారీ బహిరంగ సభయ ఏర్పాటు చేశారు. సుమారు ఐదు వందల కోట్ల నిధులతో మెడికల్, వెటర్నరీ కళాశాలల ఏర్పాటుతో పాటు అనేక అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేశారు. అదే తీరుగా బుధవారం మహబూబూనగర్ జిల్లా కేంద్రానికి సీడబ్ల్యూసీ మెంబరు వంశీచంద్‌రెడ్డి వస్తున్న సందర్భంగా భారీ బహిరంగ సభలో సిఎం ప్రసంగించనున్నారు. విద్యారంగాని పెద్దపీట, ప్రాజెక్టుల పురోగతి కోసం చర్యలు తీసుకుంటారని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు గెలుపు లక్ష్యంగా సిడబ్ల్యూసి మెంబరు మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి గత 15 రోజులుగా పాద యాత్ర నిర్వహిస్తున్నారు. మక్తల్ నుంచి మొదలైన యాత్ర బుధవారం మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభతో యాత్ర ముగుస్తోంది. ఈ సభకు సిఎం రేవంత్‌రెడ్డి రానున్నారు. ఆయన రాకవల్ల కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహ బరితంగా సభ విజయవంతం కోసం కృషి చేస్తున్నారు. ముఖ్యంగా కొడంగల్‌కు వచ్చిన సందర్భంగా సిఎం ఐదు వేల కోట్ల నిధులతో వివిధ రకాల శంకుస్థాపనలు చేశారు. మమబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగేయ సభ విజయవంతం చేయడం ద్వారా సీఎం నుంచి అభివృద్ధి పనులకు నిధులను రాబట్టేలా సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా పాలమూర రంగారెడ్డి ఎత్తిపోతల పనులను నిలిపేసి కొడంగల్ నారాయణపేట పనులకు బడ్జెట్ కెటాయించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. ప్రాధాన్యత క్రమంగా పనులు చేయాల్సింది పోయి బేషజాలను ప్రదర్శిస్తున్నారనే పలువురు ఆరోపణలు చేస్తున్నారు. జూరాల ద్వారా నీటిని తీసుకెల్లడం పట్ల సందేహాలుయ వ్యక్తం అవుతున్నాయి. జూరాల రిజర్వాయరులో 8 టిఎంసీలకు మించి నీటి నిల్వ ఉండదు మరి కొడంగల్ ఎత్తిపోతలకు నీటిని కెటాయింపులు ఎలా అనే ప్రశ్నలు వెల్లువెత్తున్నాయి. జూరాలకు సమాంతరంగా భారీ రిజర్వాయరును నిర్మించడం ద్వారా ఈసమస్యన అధిక మించాలని కోరుతున్నారు.ముఖ్యంగా గతపాలకుల నిర్లక్ష్యం వల్ల పెండింగులో ఉన్న కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తితో పాలమూరు రంగారెడ్డి పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కోరుతున్నారు. ఇక విద్యరంగానికి పెద్ద పీట వేయడం ద్వారా తెలంగాణలోనే పాలమూరు విద్యాహబ్‌గా మార్పు చేస్తారన్న ఆలోచనతో సిఎం ఉన్నట్లు కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నారు. పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గ పరిధిలో కాంగ్రేస్ గెలుపుకోసం కార్యకర్తలు, నాయకలు కలసి రావాలని పిలుపు నిస్తున్నారు.

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ- మహబూబ్ నగర్

నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో పాలమూరు న్యాయ్ యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా దీవెన సభను విజవంతం చేద్దామని డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మన జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మహబూబ్ నగర్ కు రావడం ఇక్కడి ప్రజలకు ఆనందంగా ఉందన్నారు. అయన సభలో ఈ జిల్లా అభివృద్ధి కోసం పలు హామీలు ఇవ్వనున్నారని, పెండింగ్ ప్రాజెక్టులు, ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల ప్రకటన చేయనున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా ఈ నెల 11 నాడు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం భద్రాచలం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. ఇది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందిస్తామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు బంధు, రైతు రుణ మాఫీ కోసం కట్టుబడి ఉన్నామని, త్వరలో రైతులకు తీపి కబురు అందిస్తామని అన్నారు.పది సంవత్సరాలనుండి అధికారంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు రైతులకు చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తన సొంత జిల్లా ఉమ్మడి పాలమూరు అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నారని తెలిపారు.నేడు తెలంగాణ లో ప్రజాపాలన నడుస్తుందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు గడ్డపై మొదటిసారి సీఎం హెూదాలో అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజా దీవెన సభను ప్రజలు దీవించాలని అందరు సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన ప్రజా దీవెన వాల్ పోస్టరును స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో నాయకులు ఎస్ వినోద్ కుమార్, లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ ఖాద్రి, సి జే బెనహర్, అవేజ్,సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.



ప్రజా దీవెన బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తొలిసారిగా వనపర్తి నియోజకవర్గం విచ్చేస్తున్న సందర్భంగా భారీ ర్యాలీ, సన్మాన కార్యక్రమం ఉంటుందని జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ తెలిపారు. బుద్ధారం గండి అంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గోపాల్పేట మీదుగా వనపర్తి పట్టణానికి వస్తారని అనంతరం శ్రీనివాస పద్మావతి గార్డెన్స్ లో సన్మాన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి పిసిసి మెంబర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఓబీసీ మత్స్యకార కమిటీ మహిళా కమిటీ రైతు కమిటీ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ దివ్యాంగుల సోషల్ మీడియా జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మండల కమిటీ అధ్యక్షులు అన్ని కమిటీల కార్యవర్గం కార్యకర్తలు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు అదే విధంగా సాయంత్రం నాలుగు గంటలకు మహబూబ్‌నగర్ జరిగే ప్రజా దీవెన బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- చదువుతూనే ఉన్నత శిఖరాలకు ఎదుగాలి
- ఘనంగా ఉపాధ్యాయులు సన్మానం

నవతెలంగాణ- వంగూరు

వంగూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వం పాఠశాలలో 2002 - 2003 సంవత్సరములో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చదువు చెప్పిన ఉపాధ్యాయులను పిలిపించి ఘనంగా సన్మానం నిర్వహించి 22 సంవత్సరాల క్రిందట చదివిన అందరూ కలుసుకొని ఆప్యాయత ప్రేమ స్నేహ బంధం అప్పటి చిలిపి చేష్టలను మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువుతూనే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చు అని, చదివిన తరువాత ఏ పనైనా చేయవచ్చు కానీ చదువు లేకుండా ఎవరు కూడా ముందుకు వెళ్లలేదని గుర్తు చేశారు. బాల్యంలో చదివిన చదువులు ఎంతో తీపి జ్ఞాపకాలకు గుర్తు అని విద్యార్థులు నిరూపించారు.అదేవిధంగా జీవితంలో ఎంత ఎదిగినా స్నేహ భావంతో ఉన్నంత మరొక దాంట్లో లేదని అన్నారు. మీ పిల్లలను బాగా చదివించి ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు సర్దార్ చంద్రారెడ్డి వెంకట్ రెడ్డి విజయ్ కుమార్ శంకరయ్య వరలక్ష్మి చెన్నకేశవులు శంకర్ నాయక్ శ్రీనివాసులు అటెండర్ రాజబాబు బలరాం లింగమ్మ ను ఘనంగా సన్మానాన్ని నిర్వహించి పాదాలకు నమస్కరించారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు ఎన్ని పెట్టుకున్న తక్కువని అని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎల్లాగౌడ్ జనార్ధన్ రాజు మురళి సైదులు సురేష్ వెంకటయ్యగౌడ్ కృష్ణ , నర్మదా సంధ్య మాధవి వనిత ఉమారాణి శివ లీల తదితరులు ఉన్నారు.

ఓబేదుల్లా కోత్వాల్‌కు ఘన సన్మానం





నవతెలంగాణ-మమబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఇటీవల రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్‌గా నియామకం అయిన కాంగ్రెస్ సీనియర్ నాయ కులు మాజీ డీసీసీ అధ్యక్షులు ఓబేదల్లా కోత్వాల్‌ను సీపీఐ (ఎం) నాయకులు ఘన ంగా సన్మాని ంచారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయానికి వచ్చిన సందర్భంగా శాలువా కప్పి పూల బొకేను అందజేశారు. సన్మానం చేసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి ఎ, రాములు, సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, బొల్లె చంద్రకాంత్, రివికుమార్ నవతెలంగాణ రీజియన్ మేనేజర్ ఎం కార్తీక్ ఉన్నారు. అనంతరం ఆయన నవతెలంగాణ పత్రిక కార్యాలయాన్ని సందర్శించి పత్రిక నడుస్తున్న తీరుతో పాటు అనేక విషయాలు అడిగి తెలుసకున్నారు.దేశ రాజకీయాలు పార్టీలు వ్యవహరిస్తున్న తీరు లౌకిక వాదం తదితర అనేక అంశాలపై ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యన్ని కాపాడటానికి కృషి చేస్తున్న కమ్యూనిస్టు పార్టీలు, నవతెలంగాణ వంటి పత్రికల సిబ్బందికి అభినందనలు తెలిపారు.అనంతరం అవాజ్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌస్‌బాయ్, సత్తార్, నాయకులు ముక్తార్, గోరీబాయ్,ఫయాజ్, ఇక్బాల్‌లు పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్, భరత్,ప్రజా సంఘాల నాయకులు ,నవతెలంగాణ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యవారిపల్లి లో ఇసుక అనుమతులు రద్దు చేయాలి

- విలేకరులు సమావేశంలో యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి,బీజేపీ మండల అధ్యక్షులు కావాలి నరేందం
- ఇసుకాసురులున్న ఇసుకను తోడేస్తుండటం వల్ల భూగర్భజలాలు ఎడిపోతున్నాయని వైనం



నవ తెలంగాణ - మిడ్జిల్

అనుమతుల పేరుతో ఇసుకను దూర ప్రాంతాలకు తరలిస్తుండడంతో దుందిబి పరిపాక ప్రాంతమైన చిలువేరు అయ్యవారిపల్లి వెలుగోముల గ్రామాలలో ఇసుక తరలించడంతో భూగర్భ జిల్లాలు అడుగంటిపోయి ఉన్న బోరు బావులు ఎండిపోతే పంటలు ఎలా పండుతాయని అయ్యవారిపల్లిలో ప్రభుత్వం ఇచ్చిన ఇసుక అనుమతులు రద్దు చేయాలని యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లెతిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కావాలి నరేందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు, మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లి గ్రామ శివారులో ఉన్న దుందుభి వాగులో ఉన్న ఇసుకను యథేచ్ఛగా తోడేస్తున్న గానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గ్రామ సమీపంలో ప్రవహించే దుందుభి వాగు ఉండటం వల్ల గ్రామం చుట్టూ పరిసర ప్రాంతాల్లో భూగర్భజలాలు నిండుగా ఉన్నాయని వారు తెలిపారు. కానీ ఇప్పుడు తోడేళ్ళ మాదిరిగా ఈ ఇసుకాసురులు ఉన్న ఇసుకను తోడేస్తుండటం వల్ల భూగర్భ జలాలు ఎడిపోతున్నాయని అన్నారు. ఇదేంటని ఫిర్యాదులు చేసి ప్రశ్నించిన రైతులపై ఆ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారు దౌర్జన్యం చేస్తు న్నారని ఆయన అన్నారు. వీరికి అధికారులు ,పోలీసులు వత్తాసు పలుకుతూ రైతులపై, గ్రామస్తులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారు అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే నిర్మాణాలను బూచీగా చూపించి వాగులోని ఇసుకనంతా తోడేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి సమాజానికి అన్నం పెట్టే రైతులపై దాడులు చేయడమే కాకుండా వారిపై అక్రమంగా కేసులు పెడుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని తెలిపారు. గత ప్రభుత్వంలో అయ్య వారిపల్లిల ఇసుక అనుమతులు రద్దు చేయాలని రైతులు ప్రతిపక్ష నాయకులు రోడ్ ఎక్కి ధర్నా చేయడంతో ఇచ్చిన ఇసుక అనుమతులు గత ప్రభుత్వం రద్దు చేశారని తెలిపారు. ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో గ్రామ బొడ్రాయి సాక్షిగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారి అంతు చూస్తానని చేసిన వాగ్దానం ఏమైందని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. మీ మద్దతు ఇసుక మాఫియాకా లేక రైతులకా తేల్చాలని కోరారు. ట్రాక్టర్లు, టిప్పర్లలో ఇసుకను యధేచ్చగా తీసుకుపోతూ ఎన్నో ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీన వైఖరి అవలం భించడం దేనికి సంకేతమని అధికారులు తెలుపాలన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించి ఇసుకను తవ్వేస్తూ ఈ ప్రాంతంలో అలజడులకు కారణమవుతున్న ఇసుక మాఫియా వారిపై కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేశారు. సీఎం జిల్లా పర్యటనలో అయ్యవారిపల్లి రైతులతో కలిసి ఇసుక అక్రమలపై వారి దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు.విలేకరుల సమావేశంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి ,గిరిజన మోర్చా అధ్యక్షులు నరేష్ నాయక్, మండల కోశాధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
బుధవారం | మార్చి 06, 2024 | www.navatelangana.com

ప్రజా దీవెన బహిరంగ సభకు తరలిరండి

- వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిర్ల చందర్

నవతెలంగాణ వనపర్తి రూరల్

మహబూబ్‌నగర్ ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో సాయంత్రం నాలుగు గంటలకు ప్రజా దీవెన బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిర్ల చందర్ తెలిపారు. ఈ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ముఖ్య నాయకులు పెద్దలు పార్టీ శీలురు జడ్పీటీసీలు మాజీ జెడ్పిటిసిలు ,ఎంపీపీలు మాజీ ఎంపీపీలు పట్టణ కౌన్సిలర్లు తరలి రవాలన్నారు. మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అధ్యక్షులు కాంగ్రెస్ కమిటీ మండల కమిటీ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు మండల యూత్ అధ్యక్షులు గ్రామ కమిటీ సభ్యులు పార్టీ మహిళా సంఘాల సభ్యురాలు యువకులు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి వాహనాలు బయలుదేరడం జరుగుతుందని ఆయన తెలిపారు.

యువకుడి ఔదార్యం.,

నవ తెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని ఒకటో వార్డు, ఖానాపురం గ్రామానికి చెందిన జ్ఞాన తేజ అనే యువకుడు. గత కొంతకాలంగా (హెయిర్) వెంట్రుకలు పెంచుకొని క్యాన్సర్ బారిన పడిన వారి కోసం తన వెంట్రుకలను (డొనేట్) బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా అట్టి యువకుడిని పలువురు ప్రశంసించారు.

కేంద్ర ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలి

- రైతు రైతు జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి



నవతెలంగాణ - వీపనగండ్ల

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గ్రామంలో రైతులతో కలిసి రైతు సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ఎన్నో రోజులు నుండి రైతులకు రాత పూర్వకమైన హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా, ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమాన్ని లాఠీలతో అణిచివేస్తూ ఇద్దరు రైతుల మరణానికి కారణమైన బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని వారు డిమాండ్ చేశారు.పార్లమెంటులో కనీస మద్దతు ధరల చట్టం ఏర్పాటు చేయాలన్నారు. జూరాల కాల్వలకు సాగునీరు రాకపోవడంతో మామిడి తోటలు ఇతర పంటలు ఉండిపోవడం జరుగుతుందన్నారు. గోపాల్ దీన్నే రిజర్వాయర్లు లో రోజుకు నీరు తగ్గడంతో తాగునీటి సమస్య కూడా ఏర్పడే అవకాశముందన్నారు. ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి సాగు తాగు నీరుకు నిరు విడుదల చేసే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు సత్యం రైతు సంఘం గ్రామ నాయకులు వెంకటయ్య, నిరంజన్, కృష్ణయ్య ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

డీఎల్‌పీ ఓ రహదారి విషయంపై విచారణ

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో ఇద్దరు వ్యక్తుల రహదారి విషయమై ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై మంగళవారం డిఎల్‌పిఓ రఘునాథ్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు గ్రామాన్ని సందర్శించి ఇద్దరు వ్యక్తుల రహదారి పరిశీలించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. వీరివెంట పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

నేటి మహాసభ జయప్రదం చేయండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- ఆత్మకూర్



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నేడు ఎంవీఎస్ కాలేజీ గ్రౌండ్ నందు సాయంత్రం 5 గంట లకు కాంగ్రెస్ పార్టీ ప్రజా దీవెన భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు.ఈ మహాసభకు పులిబిడ్డ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ యనమల రేవంత్ రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చందర్ రెడ్డి ,మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ,మరియు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,పార్టీ ప్రజా ప్రతినిధులు,అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు.

గ్రామ సమస్యలు పరిష్కారాలంచాలని వినతి



నవ తెలంగాణ - ఆత్మకూరు

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యంలో కొంకనోని పల్లి .గ్రామసమస్యలపై పంచాయతీ కార్యదర్శి ప్రదీప్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు బి వెంకటేష్ ,అజయ్ గ్రామ కార్యదర్శి డి మహేష్ మాట్లాడుతూ గ్రామంలో వేసవికాలం ప్రారంభమైనచో మంచినీళ్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే ప్రత్యామ్నాయం చూడాలన్నారు. అదేవిధంగా గ్రామంలో వీధిలైట్లు డ్రైనేజీలు సీసీ రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. గ్రామంలో దోమల బెడద నుండి కాపా డాలని బ్లీచింగ్ పౌడర్ ను వేయాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ ఆఫీస్ ముందు ఉన్న ఐమాక్స్‌లైట్లను రిపేర్ చేసి వేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో గ్రామ నాయకులు మొగిలి, వెంకటేష్ ,శ్రీకాంత్, రాజు శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు.అజయ్

నవతెలంగాణ - ఆత్మకూరు



అమరచింత మండల పరిధి లోని కొంకని వానిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి కూలీలతో ఆయన మంగళవారం మాట్లాడుతూ. గత ఏడాది చేసిన కూలీల డబ్బులు అకౌంట్ లాక్ కావడం వల్ల.డబ్బులు రాకుండా పోయిందని వాపోయారు. పని ప్రదేశంలో టెంటు సౌకర్యం లేదని. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచాలని. ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న కూలీలు వెంటనే చెల్లించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధికి కేవలం 66 వేల కోట్ల బడ్జెట్ కేటాయించడం అంటే ఉపాధిని నిర్వీర్యం చేయడంలో భాగమేనని విమర్శించారు. కొలతలతో నిమిత్తం లేకుండా రోజు కూలి 600 ఇవ్వాలని ఏడాదికి 200రోజు ల పని కల్పించాలనిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శంకర్.మహేష్ మొగిలన్న.రాజు అంజిలన్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ కేంద్రమంత్రి సందర్శన

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ సమీపంలో గల మల్లాపురం శ్రీ ఆంజనేయ స్వామిని మంగళవారం ఉదయం మాజీ కేంద్రమంత్రి సూర్యప్రకాశ్ రెడ్డి సందర్శించారు .సందర్భంగా ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు ,నియోజకవర్గం నాయకులు తులసిరాజు ,మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, రామలక్ష్మారెడ్డి , గంగాధర్, హజ్మతుల్లా, సాయి రాఘవ, రఘుగౌడ్ ,వెంకటన్న, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





నవ తెలంగాణ- వనపర్తి

జిల్లాలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా లైన్ డిపార్ట్మెంట్ లు సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ తో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలను పూర్తిగా నియంత్రించే దిశగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వలస కార్మికుల ప్రాంతాల్లో తనిఖీ చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. మందు కల్లు, బెల్టు షాపులను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తీర్ణాకారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ పొలాల్లో ఎక్కడైనా గంజాయి సాగు చేస్తున్నట్లు ఉంటే పసిగట్టాలని సాగు చేసేవారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయిని మొక్కల సాగు పై నిఘా ఉంచేలా ఎ.ఈ.ఒ లను ఆదేశించాలని జిల్లా వ్యవసాయాధికారికి సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నషా ముక్త్ భారత్ లో భాగంగా డీ అడిక్షన్ కేంద్రాలను, కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగ నియంత్రణ లో ఉందని, అయినప్పటికీనీ ఎప్పటికప్పుడు కళాశాలల్లో అవగాహన కల్పిస్తూ మెడికల్ షాపు, బెల్ట్ షాపు ల పై నిఘా పెడుతూ యువతకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచీత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆర్డీవో పద్మావతి, డ్రగ్ ఇన్స్పెక్టర్ రష్మి, జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా నియమాలు పక్కాగా అమలు చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా, రహదారి భద్రతా నియమాలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోనీ కాన్ఫరెన్స్ హాల్లో రహదారి భద్రతపై జిల్లా ఎస్పీ రక్షితా కే మూర్తి తో కలిసి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, లైట్లు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం వంటి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండలాలవారీగా ఎక్కడెక్కడ రోడ్లు ప్రమాదకరంగా ఉన్నాయో గుర్తించి జాబితా సమర్పించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. రహదారి భద్రతా సమన్వయ కమిటీ అధికారులు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పర్యటించి ప్రమాదానికి గల కారణాలను గుర్తించి భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ప్రమాదకర స్థలాల్ని గుర్తించేందుకు వారానికి రెండు రోజులు కమిటీ సభ్యులు కేటాయించాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఆయా ప్రాంతాల్లో అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు. ఇక మున్సిపాలిటీలలో మ్యాన్ హెూల్స్ మూసివేయడం, ప్రయాణికులకు అంతరాయం కలిగించేలా ఉన్న పెరిగిన చెట్లను అవసరమైన మేర తొలగించి ప్రమాదాల్ని నివారించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పార్కింగ్ కోసం స్థలాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ముఖ్యంగా వాహనదారులు అతివేగంగా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇకపోతే ఆర్టీసీ బస్సులు రహదారి పైన కాకుండా పక్కకు నిలిపే విధంగా సిబ్బందికి సూచించాలని రవాణా అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో గతంలో కన్నా ప్రమాదాల రేటు తగ్గిందని దీనిని మరింత తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినపుడు లైన్ డిపార్ట్మెంట్ శాఖల నుంచి రిపోర్టు సమర్పిస్తే లోపాలను అన్వేషించి, తద్వారా రాబోయే రోజుల్లో మరిన్ని ప్రమాదాల్ని జరగకుండా అరికట్టేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, జిల్లా రోడ్లు భావనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీరు దేష్యా నాయక్, పంచాయతీ రాజ్ శాఖ ఈ.ఈ. మల్లయ్య, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ , డి.యం. ఆర్టీసి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లలో వసతుల కరువు

- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్
- నీటి సమస్యలు తీర్చండి..



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలో ఇటీవల లబ్ధిదారులకు ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇండ్లలో వసతుల ఏర్పాట్లు కరు వయ్యాయని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. మంగళ వారం ఆయన ఇండ్లను పరిశీలించి సమస్యలపై మాట్లాడారు.పేరుకు ఇచ్చినాము అన్నట్లుగా వ్యవహరించిన మండల బిఆర్ఎస్ నాయకులు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి ఈ విధంగా మచ్చ తెచ్చినట్టు ఉందన్నారు.ప్రజలు నివసిస్తున్నారు కానీ బాత్రూమ్ల ద్వారా వెళ్ళే నీళ్ల కనెక్షన్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు.తాగునీటికి అక్కడి వాసులు లబోదిబోమంటుంటే వారిపై స్థానిక అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల అంతర్యం ఏంటని విమర్శించారు.ఒక్కొక్కరి దగ్గర డెబ్బై ఐదు వేల రూపాయల చొప్పున మింగిన దళారులకు వసతుల సంగతి ఎందుకు పట్టలేదని ఎద్దేవా చేశారు.కరెంట్ కనక్షన్లకు 3000రూపాయల చొప్పున తీసుకొని సామాన్య ప్రజలకు అన్యాయం ఎలా చేయబుద్ధి అయ్యిందని విద్యుత్ అధికారులను ప్రశ్నించారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో దేవరకద్ర ఆల గెలుపు వినికిటితనం తీరు పట్ల స్థానిక నాయకుల వ్యతిరేక తీరే ప్రధాన కారణంగా ఉందన్నట్లు కనిపిస్తుందని గుర్తు చేశారు.అధికారులు ప్రజల ఇండ్లను సందర్శించి వసతుల ఏర్పాట్లను కల్పించాలని స్థానిక



తహశీల్దార్ అబ్రహాం లింకన్, ఎంపీడీఓ చెన్నమ్మ ,పం చాయతీ రాజ్,ఇరిగేషన్ ఏఈలకు వెల్లడిం చారు.అదేవిధంగా డబుల్ బెడ్రూ మ్ల ఇండ్ల సమస్యలపై కలెక్టర్‌తో వివరిస్తామని సూచిం చారు. కార్యక్ర మంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్రాములు, నాయ కులు చీర్ల ప్రసాద్, కోట కొండ చెన్నయ్య, వెంకటేష్, చిరంజీవి, మొగిలి, మాసన్న,ఇండ్ల వాసులు ఉన్నారు.

ట్రస్ట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని వినతి



ఆత్మకూరు : జి శ్రీనివాసులు ట్రస్ట్ నిర్మాణానికి అను మతులు ఇవ్వాలని మంగళ వారం అమరచింత మున్సిపాలిటీ కమిషనర్ ఆత్మకూరు తహసీల్దార్‌కు వినతి అమరచింత మున్సిపల్ లో సీపీఐ(ఎం) భూ ఆక్రమణకు పాల్పడిందని ఆరోపణల నేపథ్యంలో ట్రస్ట్ కార్యదర్శి జి.ఎస్ గోపి. .వెంకటేష్ రమేష్ మండల నాయకులు అజయ్ అనంతమ్మ,రాజు లు మాట్లాడుతూ2003లో గ్రామ పంచాయతీ సర్పంచ్ తరఫున అన్ని రకాల పర్మిషన్లు జి శ్రీని వాసులు ట్రస్ట్ కు తీసుకోవడం జరిగిందన్నారు. కావాలనే కొంతమంది సోషల్ మీడియాలో సీపీఐ(ఎం) పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. జి శ్రీనివాసులు ట్రస్ట్ పేరుతో కరోనాకాలంలో అనేక రకాల సేవా కార్యక్రమాలను చేపట్టామని వివరించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లా మండల కేంద్రా లలో అమరవీరుల పేరుతో ట్రస్టులను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ కాలంలోనే హైదరాబాద్లోని సుంద రయ్య విజ్ఞాన.కేంద్రం లాంటి ట్రస్ట్ కొనసాగుతున్నదని వివరించారు. ఇదే విధంగా అనేక చోట్ల ట్రస్ట్ లను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను సీపీఐ(ఎం) కృషి చేస్తున్నదన్నారు అన్ని రకాల అనుమతులు పొందాకే ట్రస్ట్ కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని ట్రస్ట్ స్థలం విషయంలో అపో హలు ఎవరు నమ్మవద్దని పిలుపునిచారు. భవిష్యత్తులో ట్రస్ట్ నిర్మాణాలకు అధికారులు సహకారం చేయాలనీ కోరారు సీపీఐ(ఎం) ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారని తెలిపారు. విష ప్రచారాలను మానుకోవాలని హితావు పలికారు.ట్రస్ట్ ను ప్రభుత్వనిబంధన ల ప్రకారం రిజిస్ట్రేషన్ చేశామన్నారు. ఇది జీర్ణించు కోలేని కొంతమంది వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కోరారు. ఈ కార్యక్రమం లో బుచ్చన్న ,శ్యాంసుందర్. మాజీ సర్పంచ్ గోపాల్ నర్సింహా,రఘు. అంజి, రవి నాయక్.పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

- అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్



నవ తెలంగాణ- వనపర్తి

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తాగునీటి సరఫరా పై ఎంపీడీవో లు, ఎంపిఒ లు, మిషన్ భగీరథ ఎ. ఈ లతో వెబ్ ఎక్స్ మీటింగ్ ఏర్పాటు చేసి సూచనలు ఇచ్చారు. తాగు నీరు, నర్సరీ, గ్రీనరీ ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ ఒక్క ఇంటికి తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలతో మాట్లాడి స్థానికంగా ఉన్న బోర్లు, పంపుసెట్లు అన్ని మార్చి 15 లోగా మరమ్మతులు చేయించుకోవాలని ఆదేశించారు. నెలలో మూడుసార్లు ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రం చేయించాలని, నీళ్ళు నింపిన ప్రతి సారీ క్లోరినేషన్ విధిగా చేసుకోవాల్సిందిగా సూచించారు. పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ లేకుండా మరమ్మతులు చేయించుకోవాలని సూచించారు. మార్చి 7 నుండి రోజువారీ నివేదిక పంపాల్సిందిగా ఆదేశించారు. ఈ వెబ్ కాన్ఫరెన్స్ లో జడ్పి సి.ఈ.ఒయాదయ్య పీడీడి.ఆర్డీవో ఉమాదేవి, డీపీఒ రమణ మూర్తి, డియల్‌పి.ఒ రఘునాథ్ రెడ్డి , ఎంపీడీఓ లు, ఎంపిఒ లు, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అబద్ధాల తీరును ఎండగట్టాలి

- పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి...
- సమావేశంలో మాట్లాడిన ఎండి జబ్బార్

నవతెలంగాణ - మదనాపురం



బీజేపీ విధానాన్ని ఎండగట్టాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ నాయకులు మొగిలన్న అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జబ్బార్ మాట్లాడారు. నిరుద్యోగంపై చలనం చూపని మోడీ ప్రభుత్వం అధిక ధరలను పెంచి సామాన్య ప్రజలకు ఎంతో బారం మోపిందన్నారు.ఆర్థిక మాంద్యాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించి అన్నీ రంగాలను ప్రైవేటికరణ చేసి పార్లమెంట్ ఎన్నికలలో గెలుపు విధానం కోసం ఎన్నో ప్రయాసాలు పడుతున్నారని అలాంటి మతతత్వ,అల్లర్లు సృష్టించే బిజేపికి బుద్ధి చెప్పాలన్నారు.తెలంగాణలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధిపై దృష్టి సారించాలని వెల్లడించారు.ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు తప్పకుండా ప్రజలకు చేర్చాలన్నారు.200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగించిన వారికి అదనపు యూనిట్లకు మాత్రమే ఛార్జ్ వేయాలన్నారు.ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ పై గ్రామాలలో చాటింపులు వేయించాలని,రేషన్ కార్డు ప్రతి ఒక్కరికి జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహ జ్యోతి పథకం కింద కేంద్రం 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలు మొత్తంగా అర్హులకు 15 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి మార్చు ఆఖరి వారికి మూడు నెలలు కావస్తున్నా ... ఇచ్చిన నోటిఫికేషన్ లలో ఎలాంటి పొరపాటు జరగకుండా పేపర్ లీకేజ్ కాకుండా పక్బందీగా పరీక్షలు నిర్వహించాలని వెల్లడించారు.అనంతరం పార్టీ నాయ కులతో పలు అంశాలపై చర్చించి వివరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్రములు,మండల నాయకులు ప్రసాదు,విష్ణు, మాసన్న, చిరంజీవి, వెంకటేష్, కోటకొండ చెన్నయ్య, వెంకటయ్య, మొగిలి,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | మార్చి 06, 2024 | www.navatelangana.com

గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలేవి..?

నవతెలంగాణ-వంగూరు

మండల పరిధిలోని 27 గ్రామ పంచాయితీలలో విధులు నిర్వర్తించే మల్టీ పర్పస్ వర్కర్స్ నెలల తరబడి జీతాలు నిలిచిపోవడంతో కుటుంబ పోషణ ఉక్కిరి బిక్కిరి అవుతున్నామని యూనియన్ అధ్యక్షులు మొగులాల్ తెలిపారు. ఇచ్చేది తకువ వేతనం అది కూడా సమయానికి రాక నాన ఇబ్బందులు పడుతున్నారు. అధికారులను సంప్రదించగా స్పెషల్ ఆఫీసర్ల జాయింట్ చెక్ ఆమోదం లభించలేదని చెప్తున్నారు. ఒక్కో గ్రామ పంచాయితీలో దాదాపు 5 నుండి 7 నెలలుగా జీతాలు రావాల్సి ఉందని తెలిపారు. మేము బతుకుతూ మా కుటుంబాలను బతికించుకునేది ఎట్లని వారు వాపోతున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా వుంచే గ్రామ పంచాయతీ సిబ్బంది పట్ల ప్రభుత్వం చొరవ తీసుకొని జీతాలు ప్రతి నెల 1వ తేదీన అందించాలని కోరారు.

'వీడియో కాన్ఫరెన్స్‌కు ప్రతి ఒక్కరవ్వాలి'

నవతెలంగాణ-వంగూరు

మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరగబోయే వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభానికి అధికారులు, తహసిల్దార్, ఎంపీడీఓ, హార్టికల్చర్ ఆఫీసర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, విద్యుత్ శాఖ ఇంజనీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ, ప్రాథమిక సహకార సంఘం సీఈవోలు తప్పనిసరిగా హాజరు కావాలని స్పెషల్ ఆఫీసర్ అనుజారాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండారెడ్డిపల్లిలో రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రవణ విధానం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాల పై అవగాహన ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని, ఉదయం 11గంటలకు హైదరాబాదు నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిచే ప్రారంభించబడును. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొంటారని తప్పనిసరిగా అందరు హాజరుకావాలని కోరారు.

శ్రీశైలంకు ప్రత్యేక బస్సులు..



నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ పట్టణ, పరిస ప్రాంతాల ప్రయాణికులకు తెలియజేయునది ఏమనగా ఈనెల 8 శుక్రవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా టీఎస్ ఆర్టీసీ నాగర్‌కర్నూల్ డిపో నుండి ఈనెల 6 నుంచి 9 వరకు 20 స్పెషల్ బస్సులు శ్రీశైలంకు నడపనున్నట్లు డిపో మేనేజర్ టి.దేవరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్స్‌ప్రెస్ ఛార్జీ రూ.310, డీలక్స్ చార్జీ రూ.350, సూపర్ లగ్జరీ ఛార్జ్ రూ.390 లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచుతామన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని, ప్రయాణికులు ఎట్టి పరిస్థితిలో ప్రైవేటు వాహనా ల్లో ప్రయాణం చేయకుండా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు.

రాయల గండి జాతర కర్ర పత్రాలు ఆవిష్కరణ



నవతెలంగాణ - ఉప్పునుంతల

పదర మండల పరిధిలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి రాయల గండి జాతరకు సంభందిచిన కరపత్రాలను మంగళవారం ఉప్పునుంతల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి చేతుల మీదుగా రాయల గండి జాతర నిర్వహుకులు, గ్రామస్థులతో కలిసి విడుదల చేశారు. ఈనెల 11 నుండి 16 వరకు జాతరలో ధ్వజ స్తంభం ఏర్పాటు, రాష్ట్రస్థాయి వాలిబాల్ టోర్నమెంట్, కోలాటం, భజన పోటీలు, సత్యహరి చంద్ర, చింతామణి నాటకం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. చెన్నకేశవ స్వామి భక్తులు అధికా సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలనీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి కోరారు. కార్యక్రమంలో కుంద మల్లికార్జున్, నాసరయ్య, మాజీ సర్పంచ్ అడ్వకెట్ లక్ష్మినారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్, కల్ములు బాలస్వామి, యటస్వామీ, రామ్ చెందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ ఉద్యోగులను ఆదుకోవాలి

- రాష్ట్ర అధ్యక్షులు జుట్టు ఉత్తరయ్య



నవతెలంగాణ - తిమ్మాజీపేట

ఆయుష్ ఉద్యోగులను ఆదుకోవాలని ఆయుష్ రాష్ట్ర అధ్యక్షులు జుట్టు ఉత్తరయ్య అన్నారు. హైదరాబాదులోని బీఆర్‌కేఆర్ భవన్‌లో రెండవ పీఆర్సీ కమిటీ చైర్మన్ శివశంకర్‌ను కలిశామని వారు తెలిపారు. ఉద్యోగస్తులకు సంబంధించిన పేస్కేల్ వివిధ సమస్యలు వారి దృష్టికి వినతి పత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగుల సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నర్సారెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం కిరణ్ కుమార్ ఉన్నారు.

కాసులు కురిపిస్తున్న 'ఈతకల్లు'

- స్వయంకృషితో సృష్టించుకున్న ఈతవనం
- స్వచ్ఛమైన నీరాతో స్వయం ఉపాధి
- 400పైగా ఈత వనాలతో సహజమైన కల్లు
- కల్తీ కల్లుకు చెక్ పెడుతున్న రైతు బొందయ్య గౌడ్



నవతెలంగాణ - ఊరుకొండ

అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపనతో తనకున్న వ్యవసాయ పొలంలో పంట సాగుకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఒడ్డు ఒరాల పైన.. గెట్లకు నాలుగేళ్ల క్రితం సుదూర ప్రాంతాల నుండి తెచ్చిన 400 ఈత మొక్కలు నాటాడు. అట్టి ఈత మొక్కలు నేడు ఓ పెద్ద ఈత వనంగా మారి ప్రకృతిలో సహజ సిద్ధంగా ఏర్పడిన నీరా, స్వచ్ఛమైన ఈతకల్లు తయారుచేసి విక్రయిస్తుండడంతో మానవాళికి మంచి ఆరోగ్యంతో పాటు తనకు కాసుల వర్షం కురుస్తుందని నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన తిరుమణి బొందయ్య గౌడ్ తెలిపారు. ఈత మొక్కల ద్వారా నీరా స్వచ్ఛమైన కల్లు తీసేందుకు నలుగురు వ్యక్తులకు ఉపాధి కల్పిస్తున్నారని చెప్పుకొచ్చారు. కల్లు అనగానే పిచ్చి కలిపి కృత్రిమంగా తయారుచేసే మందు కల్లును మరిపించేలా స్వయం కృషితో ఈత మొక్కలు నాటి స్వచ్ఛమైన ఈతకల్లు తయారుచేసి విక్రయించడం వల్ల మానవాళికి సంక్రమించే గుండె పోటు, మూత్రపిండాల సమస్యలు, పొట్టలోని కలుషితాన్ని తొలగించేలా స్వచ్ఛమైన ఈతకల్లు ఎంతగానో ఉపకరిస్తుందని బొందయ్య గౌడ్ పేర్కొన్నారు. వ్యవసాయ పంటల సాగుతో పాటు ఈత మొక్కల సాగు కూడా ఎంతో శ్రద్ధగా చేస్తున్నానని.. దాని ఫలితమే నేడు ఈతచెట్ల ద్వారా స్వచ్ఛంగా లభిస్తున్న నీరా, ఈత కల్లు విక్రయించడం ద్వారా వచ్చే డబ్బులు పంటల సాగుకు వచ్చే డబ్బుల కంటే అధికంగా ఉన్నాయన్నారు. ప్రస్తుత సమాజంలో ఎక్కడ చూసిన మద్యం విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఊరురా అడుగడుగున బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. మద్యం సేవించడం వల్ల కలిగే నష్టాల నుండీ, కల్తీ కల్లుకు చెక్ పెట్టే విధంగా తన వ్యవసాయ పొలంలోని ఈత వనాల ద్వారా ప్రకృతి సిద్ధంగా తయారైన నీరా, ఈతకల్లు ప్రజలు సేవించడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండడంతో పాటు ముఖ్యంగా మానవుని శరీరంలోని వ్యర్థాలను తొలగించి కిడ్నీ బాధితులకు ఇది ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. స్వచ్ఛమైన నీరా, ఈతకల్లు కోసం సుదూర ప్రాంతాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. ప్రతి వారంలో ఆది, మంగళ, గురు, శుక్ర వారాలలో అధిక గిరాకీ వస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం సహకరిస్తే మరింత అభివృద్ధి చేస్తా..



ప్రభుత్వం గౌడ సంఘాలకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తే ఈత వనాలను మరింత అభివృద్ధి చేసి మాన వాళికి మంచి ఆరోగ్యంతో పాటు కొన్ని కుటుంబాలకు ఉపాధి కల్పిస్తా. ప్రస్తుతం కనుమరుగవతున్న ఈత వనాలను అభివృద్ధి పరచాలంటే వ్యవసాయ పొలంతో పాటు సాగునీరు తప్పనిసరిగా ఉండాలి. పక్క తిపరమైన ఈత వనాల ద్వారా లభ్యమయ్యే స్వచ్ఛమైన నీరా, ఈత కల్లు దొరకడం గగనంగా మారింది. మద్యం ప్రియులు మద్యం మానివేసెలా స్వచ్ఛమైన నీరా, ఈతకల్లు ఉపకరిస్తుంది. గౌడ కులస్తులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలి.

– గౌడ రైతు తిరుమణి బొందయ్య గౌడ్.

పార్లమెంట్ ఎన్నికల్లో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నవతెలంగాణ-కందనూలు

వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని నాగర్‌కర్నూలు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన సెక్టోరల్ అధికారులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరై మాటాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు సెక్టోరల్ అధికారులు తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. సెక్టోరల్ అధికారులు భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి సౌకర్యాలపై కార్యాచరణ రూపొందించాలని, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని సెక్టోరియల్ అధికారులు సీరియస్‌గా తీసుకొని పనిచేయాలన్నారు. పోలింగ్ పూర్తయి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్‌కు తీసుకొచ్చే వరకు పూర్తి బాధ్యత మీరే తీసుకోవాలన్నారు. ప్రస్తుతం సెక్టోరల్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, పోలింగ్ కేంద్రాల మౌలిక సదుపాయాలపై నివేదికను కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, సంబంధిత అధికారులకు కేటాయించిన విధులు, నియమనిబంధనలను తూచా తప్పక పాటిస్తూ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ, ఉన్నతాధికారులకు తగిన సమాచారం అందించాలన్నారు. డిసెంబర్ 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో ఏవైనా సమస్యలు, లోటుపాట్లు గుర్తించినట్లయితే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని సూచించా రు. అనంతరం సెక్టోరల్ అధికారులు తమ సమస్యలను జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకోని రాగ వాటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. సెక్టోరల్ ఆఫీసర్లు ఎన్నికల సదుపాయాలపై తగిన నివేదిక ఇవ్వాలనీ, ముఖ్యంగా తాగునీరు, ర్యాంపు, ఫర్నిచర్, విద్యుత్, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసకోవాల్సిందిగా పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. డిప్యూటీ సీఈఓ ట్రైనర్ గోపాల్ నాయక్ సెక్టోరల్ అధికారులకు ఎన్నికల్లో సెక్టర్ అధికారులు నిర్వహించాల్సిన అంశాలపై శిక్షణ అందించారు. ఈ శిక్షణా తరగతుల్లో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ట్రైనర్ గోపాల్ నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సెక్టోరల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





మిగులు భూములు పేదలకు పంచాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్



నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాలో సమగ్రపు సర్వే నిర్వహించి మిగులు భూములను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయప్రసాద్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన భూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం పేదలకు భూములు పంపిణీ చేయాలని, ధరణిలో ఉన్న లోపాలను సవరించి రైతులకు భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూలీలకు శాపంగా మారిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా భూమిలేని నిరుపేదలకు తక్షణమే 12వేల రూపాయలు అందజేయాలని, మహిళలకు 2,500 నెలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అధ్యక్షునిగా ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు వర్దం పర్వతాలు, ఆర్.శ్రీనివాసులు. జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు సంఘం నాయకులు, కార్యకర్తలు, కూలీలు పాల్గొన్నారు.



సరైన సమయంలో పశువులకు చికిత్స చేయించాలి

- జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జెవీ.రమేష్



నవతెలంగాణ - తిమ్మాజీపేట

వ్యాధి సోకిన ప్రతి పశువులకు సరైన సమయంలో చికిత్స చేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జెవీ.రమేష్ అన్నారు. మండలంలోని గొరిట, అప్పాజీపల్లి, అవంచ గ్రామాలలో పశువైద్య సిబ్బంది పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాడి రైతులతో మాట్లాడి పాడి పరిశ్రమపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యాధి ఆవులు, గేదెలు, ఎద్దులు, గొర్రెలు, మేకలకు సోకుతుంది. వ్యాధి సోకినప్పుడు సరియైన సమయంలో చికిత్స చేయలేకపోతే చనిపోతాయి. దీని వలన రైతులకు ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు శివరాజ్, శ్రావణి, సిబ్బంది ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని సాతాపూర్, చంద్రకళ్ గ్రామపంచాయతీ యందు ఉన్నటువంటి పశువులకు గాలికుంటు రోగం టీకాలు ఇచ్చినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ మధు, డాక్టర్ అశ్వినిలు తెలిపారు. మూగజీవాలైన పశుసంపదలు కాపాడుకోవడానికి ప్రతి రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మధు కోరారు. కార్యక్రమంలో కాంపౌండర్ శైలజ, వెంకటేష్ అటెండర్ పుల్లయ్య, వేమారెడ్డి, సలీం, గోపాలమిత్ర యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ స్కూల్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి



నవతెలంగాణ-కందనూలు

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్, రామంతపూర్ స్కూళ్లలో ఒకటవ తరగతి డే స్కాలర్ ప్రవేశం కోసం నాగర్‌కర్నూల్ జిల్లా వాస్తవ్యులై అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ గిరిజన కులాల వారి వార్షిక ఆదాయం ఒక లక్ష యాభై వేలకు మించకుండా ఉండాలని, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రెండు లక్షలకు మించకుండా ఉండాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రం విద్యార్థి పేరు మీదనే ఉండాలని విద్యార్థిని విద్యార్థులు జూన్ 1-2017 నుంచి మే 31-2018 మధ్య జన్మించిన వారే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూలు జిల్లాకు కేటాయించిన 6 సీట్లకు గాను మూడు సీట్లు చెంచు విద్యార్థులకు, రెండు లంబాడీ విద్యార్థులకు, ఒకటి ఇతర గిరిజన కులాల విద్యార్థులకు కేటాయించారన్నారు. నివాస, కుల, ఆదాయ ధ్రువపత్రాలను మీసేవ కేంద్రాల ద్వారా పొంది న గిరిజన అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ మార్చి 11వ తేదీ సాయంత్రం 5గంటలలోగా నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరేట్ భవనంలోని ఎఫ్-27 గిరిజన సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలన్నారు. మన్ననూరు గిరిజన సహాయ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో మార్చి 14న ఉదయం 11గంటలకు లక్కీ డ్రిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. అర్హులైన గిరిజన కులాల విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



బిజినేపల్లి : అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యం కొనిభద్రపర్చిన మానసపాడు సైదులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎస్సై తెలిపిన వివరాల మేరకు మండలంలోని మంగనూర్ గ్రామానికి చెందిన నింది తుడు గ్రామంలో ప్రజా పంపిణీ బియ్యంను రూ.10కిలోకు కొనుగోలు చేసి ఇంట్లో భద్రపర్చినట్లు పక్క సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ నాయబ్ తహసీల్దార్ రాంమోహన్‌తో కలిసి తనిఖీ చేయగా 6 క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించినట్లు తెలిపారు. అక్రమంగా ను స్వాదీనం చేసుకొని బిజినేపల్లిలోని రేషన్ డీలర్ నాగమణికి అప్పగించి మానసపాడు సైదులుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజా పంపిణీ బియ్యంను అమ్మిన, కొనుగోలు చేసిన క్రిమినల్ కేస లు నమోదు చేస్తామని ఎస్సై నాగ శేఖర్ రెడ్డి హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ భర్త మృతి



నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని రేవల్లి గేటు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఎన్నెడ్ల నిర్మలమ్మ భర్త జంగారెడ్డి(55) మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మిజిల్ నుండి బైక్‌పై ఊరుకొండకు వస్తున్న జంగారెడ్డి బైక్‌ను కల్వకుర్తి నుండి జడ్చర్ల వైపు వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో జంగారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తునట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తప్పిపోయిన వ్యక్తిపై ఫిర్యాదు



నవతెలంగాణ - తిమ్మాజీపేట

తిమ్మాజీపేట మండల కేంద్రానికి చెందిన ఆరెకటిక శ్రీనివాస్ 54 అనే వ్యక్తి తప్పిపోయాడని మంగళవారం ఆయన కుమారుడు శ్రీకాంత్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 28న ఇంటి నుండి వెళ్లిన మనిషి తిరిగి రాలేదని బంధువులకు, తెలిసిన వారికి సమాచారం ఇచ్చిన రాలేదని బదులు చెప్పడంతో పలుచోట్ల వెతికిన ఫలితం కనిపించని కారణంగా పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఏఎస్ఐ ఉమెన్స్ ప్రిస్కిల్లా తెలిపారు.

నేడు నూతన ధ్వజ స్తంభం, నవగ్రహాల ప్రతిష్ట

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్‌లో బుధవారం వేద పండితులతో శివాలయంలో నూతన ధ్వజస్తంభం, నవగ్రహాల ప్రతిష్టలు జరుపుతున్నట్లు స్థానిక మాజీ సర్పంచ్ వి.సత్యం, ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల వారు, అలాగే గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకొని దేవుని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

శివాలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం..

ఈనెల 8న మహాశివరాత్రి సందర్భంగా దేవుని తిరుమలాపూర్‌లో వెలిసిన శివాలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం రాత్రి 9గంటలకు జరపాలు జరుగుతుందని, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతీ పరమేశ్వరుల కళ్యణోత్సవం తిలకించి వారి కృపకు పాత్రులు కావాలని స్థానిక మాజీ సర్పంచ్ బి.సత్యం, ఆలయ కమిటీ సభ్యులను భక్తులను కోరారు.

నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజలు..

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం వారిచే నూతనంగా శ్రీ కన్యకా పరమేశ్వరి పరిహార క్షేత్రం ప్రతిష్టాత్మగా మహోత్సవాలను సోమ వారం ప్రారంభించారు. మంగళవారం నూతనంగా చేయించిన విగ్రహాలను గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయాల్లో, వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు భజనలు చేస్తూ ఉత్సవాల ఊరేగింపు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పోలా చంద్రమౌళి, ఉపాధ్యక్షులు పూల రాజశేఖర్, గోల కిషోర్, సోమిశెట్టి రాజశేఖర్, సెక్రటరీ జనంపల్లి సాయి ప్రకాష్, ట్రెజరీలు పోలా భాస్కర్, జనుంపల్లి ప్రవీణ్ కుమారులు, జాయింట్ సెక్రెటరీ జనంపల్లి కరుణాకర్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 5 నుంచి 7వ తేదీన కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట జరిగేంత వరకు ప్రతిరోజు ఆలయంలో హోమాలు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

నూతన జిల్లా గౌడ కార్యవర్గం ఏకగ్రీవ ఎంపిక



నవతెలంగాణ-కందనూలు

హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ ఆడిటోరియంలో ఇటీవల జరిగిన జై గౌడ్ ఉద్యమం జాతీయ ప్లీనరి సమావేశ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా గుండ్రాతి నారాయణ గౌడ్ గారిని నూతనంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా 2024 నుండి 2026 సంవత్సరాని గాను నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవ ఎన్నిక తదుపరి ప్రమాణస్వీకారం చేయించారు. జిల్లా అధ్యక్షులుగా తమటం వెంకటస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి చుక్క వెంకటరమణ గౌడ్, కార్యదర్శి దగడాల సుదర్శన్ గౌడ్, జిల్లా జై గౌడ్ ఉద్యమం మహిళా అధ్యక్షురాలుగా సోమ ప్రగతి గౌడ్, ప్రధానకార్యదర్శిగా పటపర్ల శశికలగౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు సింగారి జ్యోతి గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు పలుస నిర్మలగౌడ్, ఎంపిక చేశారు. కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం జాతీయ, రాష్ట్ర, జిల్లాల ప్రతినిధులు, జిల్లా నుండి మొల్గర రమేష్ గౌడ్, సూరగొని వెంకటస్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్, శిరీష, మండల నాయకులు రంజిత్ గౌడ్, కుందేన ఆంజనేయులు గౌడ్, యుగేందర్ గౌడ్, కాటమోని శ్రీధర్ గౌడ్, వంగ లింగస్వామిగౌడ్, లింగాల చక్రధర్ గౌడ్, గుండ్రాతి సత్యం గౌడ్, కట్ట రమేష్ గౌడ్, ఎదుల నిరంజన్ గౌడ్, సూర్య నరేందర్ గౌడ్, బొడ్డు గోపిగౌడ్, శివగౌడ్, వంశీ గౌడ్, జై గౌడ్ ఉద్యమం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడి లే అవుట్ వెంచర్లు ఏర్పాటు చేయాలి

• అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

లే అవుట్ నిబంధనలకు లోబడి వెంచర్లు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. మంగళవారం నారాయణపేట పట్టణ పరిసరాలలోని లే అవుట్ ప్రాంతాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లే అవుట్ మ్యాప్ ద్వారా ప్రాంతాన్ని పరిశీలించి నిబంధనలకు లోబడి ఉందా లేదా అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వెంచర్లను తొలగించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సునీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సెకండియర్ పరీక్ష ప్రశాంతం



నవతెలంగాణ-గట్టు

మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్ రెండవ సంవత్సరం పొలిటికల్ సైన్స్, బయో కెమిస్ట్రీ, ఒకేషనల్ పరీక్షకు 323 గాను 322 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. ఒక్కరు గైర్హాజర య్యారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.శశిధర్ రెడ్డి డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ కృష్ణ వర్ధన్, హాజరైనట్లు తెలియజేశారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం చిట్యాల గ్రామ అధ్యక్షులుగా ఆటో అంజి, ఉపాధ్యక్షులుగా ములింటి మోహన్, కార్యదర్శిగా ఇంటెన్కి చిన్న అంజి, ప్రధాన కార్యదర్శిగా ఇంటెన్కి ఎర్ర నరసింహ, కోశాధికారిగా తిక్క నరేష్, సహాయ కార్యదర్శులుగా ములింటి నరేష్, బొంగురాల చిన్న అంజప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలియజేశారు.

విజయవంతమైన పల్స్ పోలియో



నవతెలంగాణ-ఊట్కూర్

మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం మూడవ రోజైన మంగళవారం ముగిసింది. గ్రామంలో జీరో నుండి ఐదు సంవత్సరంలోపు ఉన్న 303 చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశామని వైద్యశాఖ ఏఎన్ఎం దేవిక దేవి అన్నారు. ఇంటింటికి వెళ్లి పిల్లల ను గుర్తించి పల్స్ పోలియో చుక్కలు వేశామన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు జహంగీర్ బేగం, వరలక్ష్మి, సవిత, అంగన్వాడీ టీచర్ అరుణ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-మక్తల్

మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర బుధవారం ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ తరపున ధర్నా కార్యక్రమం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఉచితంగా ల్యాండ్ రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో ఓట్లు వేయించుకుంది. కానీ ఇప్పుడు పేద ప్రజల నడ్డి విరియడానికి సిద్ధపడింది. ప్రజల తరపున మన పార్టీ పోరాటం చేయడానికి ఏనాడు వెనకడుగు వేయదని తెలియజేయడానికి ప్రభుత్వం మెడలు వంచి ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయించేదాకా ఉద్యమం కొనసాగించడానికి ఉద్యమంలో భాగంగా ధర్నా నిర్వహించబడును. కావున మీరందరూ సమయానికి విచ్చేసి మన పార్టీ ధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు ఉచిత బ్యాగుల పంపిణీ



నవ తెలంగాణ-క్రిష్ణా

మండల కేంద్రంలో క్షీరాలింగేశ్వర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగులను పంపిణీ చేశారు. మంగళవారం లత రమేష్ నాయక్ ఫ్యామిలీ హైదరాబాద్ జ్ఞాపకార్థంగా అప్పర్ ప్రైమరీ స్కూల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సుమారు 150మంది విద్యార్థులకు పాఠశాల బ్యాగ్‌లు వితరణ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నారాయణ భట్ పూజారి మాట్లాడుతూ లతా రమేష్ నాయక్ ఫ్యామిలీ వారి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేయాలని సంకల్పించారాని, అందులో భాగంగానే సుమారు 150మంది విద్యార్థులకు పాఠశాల బ్యాగ్‌లను వితరణ చేశామని, విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నారాయణ్ భట్, సురేష్ బట్, సచిన్ బట్, గిరీష్ జోషి, పాదబట్, గ్రామ మాజీ సర్పంచ్ రాధా మహాదేవ, క్రిష్టప్ప, శంకరప్ప, సోలాపూర్ నాగేంద్ర, జనార్ధన్ సంతోష్, శ్రీకాంతాచార్య జీవన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శికి సన్మానం



నవతెలంగాణ-మక్తల్

మండలంలోని పాతర్చేడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుగా గ్రామ ప్రజలకు మంచినీటి సమస్యను త్వరగా పరిష్కరించాలని, అలాగే గ్రామంలో దోమల నివారణకు దోమల మందు కొట్టాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కురువ లంకాల మహేష్, జిల్లా నాయకులు బోలుబండ వెంకటేష్, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నెట్టెంపాడు వెంకటయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వై వెంకటేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్వాల కొండన్న, గ్రామ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లందడి మన్యం, సీనియర్ నాయకులు సూతరి కొండన్న, కే.వెంకటేష్ గౌడ్, నెట్టెంపాడు చంద్రయ్య, బి.సంతోష్ పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం : కలెక్టర్

నవతెలంగాణ-నారాయణపేట టౌన్

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లాలోని ఏదేని ఆస్పత్రిలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు రుజువైతే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగ ళవారం హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భస్థ పూర్వం, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం- 1994 జిల్లాస్థాయి బహుళ సర్వసభ్య అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులలో ఎన్ని సాధారణ కాన్పులు జరిగాయి. ఎన్ని సిజరిన్ ఆపరేషన్లు జరిగాయో వివరాల జాబితా తయారు చేసి ఇవ్వాలన్నారు. జిల్లాలోని స్కానింగ్ సెంటర్ల వివరాలు, ఆయా సెంటర్లలో ఇప్పటివరకు ఎన్ని స్కానింగ్‌లు చేశారనే వివరాలు తనకు తెలపాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఏదేని ఆస్పత్రిలో లింగ నిర్ధారణ నిషేధ



చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డీఎం అండ్ హెచ్ఓను ఆదేశించారు. అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం - 1994 అమలు గురించి సమావేశంలో క్లుప్తంగా వివరించారు.

కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, మలేరియా అధికారి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీలు అనైతికం

• బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యదర్శుల అనైతిక బదిలీలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వ్యతిరేకత తెలిపారు. ఎమ్మెల్యే సూచన మేరకు బీఆర్ఎస్ ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు చిన్నస్థాయి ఉద్యోగులైన గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న ఉద్యోగస్తులను గద్వాల ప్రాంతంలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రత్యేక అవసరాలు గల మహిళలను, వికలాంగులను ఏకంగా దూర ప్రాంతాలకు బదిలీ చేశారు. అధికారులకు ఒత్తిడి తీసుకువచ్చి గద్వాల ప్రాంతంలోని పంచాయతీ సెక్రెటరీలను అల్లంపూర్ ప్రాంతానికి బదిలీ చేశారు. ఈ బదిలీలలో రాజకీయ వివక్ష చూపుతూ పంచాయతీ సెక్రెటరీలను వారి అభిప్రాయాలను తీసుకోకుండా అర్థాంతరంగా రాత్రికిరాత్రి కొందరు నాయకుల ఒత్తిడికి బదిలీలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. మా ఎమ్మెల్యే నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, పంచాయతీరాజ్ శాఖ మంత్రికి వినతి పత్రం ద్వారా ఈ బదిలీల పద్ధతిని మార్చాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.



పంచాయతీ సెక్రెటరీలు వారి పరిసర గ్రామాలలో విధులను నిర్వహించే విధంగా త్వరగా ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నా మని పంచాయతీ సెక్రెటరీలకు మద్దతు గా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉండి వారి పక్షాన పోరాడడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, ఎంపీటీసీలు రాజు, జయమ్మ నర్సింహులు, మహేష్, మండల అధ్యక్షులు వెంకటన్న బీఆర్ఎస్ నాయకులు రమేష్ రెడ్డి, సవారన్న, రాముడు, మధు నాయక్, రంజిత్, పరశురాముడు, తిమ్మరాజు, నాయకులు పాల్గొన్నారు.

మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందనలు

నవతెలంగాణ-నారాయణపేట టౌన్/మరికల్

తెలంగాణ రాష్ట్రస్థాయి టైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్కూల్ గేమ్స్‌లో నారాయణపేట జిల్లా మరికల్‌కు చెందిన పీస్ ఏంజిల్స్ హై స్కూల్ విద్యార్థులు 16 మంది పోటీలో పాల్గొన్నారు. అందులో 12 మంది విద్యార్థులు ఫస్ట్ ప్లేస్ రావడం జరిగింది. వారిలో 1 గోల్డ్ మెడల్, 04 సిల్వర్ మెడల్స్, 7 బ్రౌన్ మెడల్స్ రాగ వారందరికీ మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు ఎస్పీ నాగేంద్రుడు విద్యార్థులను అభినందించి మెడల్స్, ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ నాగేంద్రుడు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి కనబరచాలని కరాటే, టైక్వాండో నేర్చుకోవడం వల్ల విద్యార్థుల శారీరక దారుఢ్యం పెరుగుతుందని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అలాగే విద్యార్థులు అత్యవసర సమయంలో తమను తాము రక్షించుకోవచ్చని ఉన్నారు. విద్యార్థులకు కోచింగ్ ఇచ్చిన టైక్వాండో కోచ్ వెంకటేష్‌ను అదనపు ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సీఐ రామ్‌లాల్, ఎమ్మార్వో రాణాప్రతాప్ సింగ్, కరస్పాండెంట్ కే.మల్లేష్, డైరెక్టర్ తిరుపతయ్య, కోచ్ వెంకటేష్, ప్రిన్సిపల్ రఘు జీవన్, పీఈటీ సురేందర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చు కోవాలి

నవ తెలంగాణ-నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ముస్తాపేటలో డీవైఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గత నెలలో 5వ తరగతిలో ప్రవేశానికి గురుకుల పరీక్షలకు సన్నద్ధం అవుతున్న ప్రాథమిక పాఠశాల ముస్తాపేట గ్రామ విద్యార్థులకు భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డీవైఎఫ్ఐ) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మాడల్ పరీక్ష నిర్వహించరు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ క్రమ శిక్షణతో మెలిగి చదువులో ప్రతిభ కనబర్చాలని ముస్తాపేట గ్రామ పాఠశాలలో చదివిన విద్యార్థులు భవిషత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మోడల్ పేపర్‌లో ప్రతిభ కనబరిచిన బిందు, భానుప్రకాష్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంజిలయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు లాలప్ప, రంగయ్య గౌడ్, డీవైఎఫ్ఐ నాయకులు గోవిందు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిములు, ఉపాధ్యాయులు చారి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ-నర్వ

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న ఉచిత గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగపరచుకోవాలని పశు వైద్య అధికారి అశోక్ సూచించారు. మండలంలో ఈనెల 3న ప్రారంభమైన టీకాల పంపిణీ కార్యక్రమం 25 వరకు కొనసాగుతుందన్నారు. అన్ని గ్రామాలలో కూడా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కాబట్టి ఆయా గ్రామాల రైతులు తప్పకుండా తమ పశువులకు టీకాలు వేయించు కొని రోగాల బారి నుండి రక్షించుకోవాలన్నారు. నేడు యాంకీ, కొత్తపల్లి గ్రామాలలో ప్రత్యేక పశు వైద్య శిబిరాలు నిర్వహించి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాలకు కేటాయించిన తేదీలలో ఆ గ్రామ రైతులు పశువుల పెంపకం దారులు అందుబాటులో ఉండి టీకాలను వేయించుకోవాలన్నారు.

ఉండవెల్లి : పశువులు ఆరోగ్యంగా ఉండేందుకు తప్పని సరిగ్గా గాలికుంటు టీకాలు వేయించాలని పశువైద్యాధికారి శిరీష అన్నారు. మంగళవారం బొంకూరు మారమునగాల గ్రామాల్లో పశువులను గుర్తించి టీకాలు వేశారు. ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా చెట్లను ఏర్పాటు చేయాలని వారు సూచించారు. 192 తెల్లజాతి పశువులకు, 170 నల్లజాతి పశువులకు టీకాలు వేసినట్లు వారు తెలిపారు. రోజువారీగా ఈనెల చివరి నాటి వరకు తప్పనిసరిగా కొనసాగుతుందని వారు తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పశువుల ఆరోగ్యం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు వాడుతారు. కార్యక్రమంలో పీఎల్ఓ మాసం గోపాలమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తులకు తీవ్రగాయాలు



నవ తెలంగాణ-క్రిష్ణా

ఎదురు ఎదురుగ ద్విచక్ర వాహనలు డికొని తీవ్ర గాయాలు అయినా సంఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని గుడేబల్లూర్ గ్రామ శివారులోని 167వ జాతీయ రహదారి,చెక్ పోస్ట్ దగ్గర ఉన్నా కృష్ణ నదిపై మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుందని స్థానికులు పోలీసులు తెలిపారు.

పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గుడెబల్లూర్ గ్రామానికి చెందిన వాకిటి శివరాజ్, అభిషేక్ ఇద్దరు కలిసి దేవాసుగురుకు వెళుతుండగా కర్ణాటక రాష్ట్ర రాయచురు జిల్లా దేవాసుగురు నుండి కృష్ణ మండలం కేంద్రానికి వస్తుండగా బస్సు వంతెన పై డీకొనడముతో తీవ్ర రక్త గాయాలు అయిందని దీంతో స్థానికులు వెంటనే అంబులెన్సు ద్వారా రాయచూర్ జిల్లా కేంద్రంలో రిమ్స్ అస్పత్రి తరలించినట్లు ఏఎస్ఐ సురేంద్ర బాబు తెలిపారు. అభిషేక్ తలకు తీవ్ర రక్తం గాయం కావడం వల్ల ఉన్నత చికిత్స నిమిత్తం రిమ్స్ ఆస్పత్రి నుండి హైదరాబాద్ తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-గట్టు

మండల పరిధిలోని బస్వాపురం ప్రాథమిక పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించి విద్యార్థులు అనుభూతులను వివరించారు. చివరిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్ వదన్ మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాలలో నిర్వహించడానికి పిల్లలు పాఠశాలలో వారి హక్కుల అభివృద్ధి అవకాశాలను గుణాత్మకమైన జీవిత విలువలను నేర్చుకుంటారని వివరించారు. విద్యార్థుల్లో భయము బిడియము తొలగిపోయి నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అక్కల బీసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియంలో స్వయం పరిపాలన దినోత్సవం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించి వ్యవహరించారు. విద్యార్థి కలెక్టర్‌గా సుఫియాన్ ప్రధానోపాధ్యాయులుగా సఫా బేగం డీఈవోగా అబ్బు కాలింగ్ ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫజల్ అహ్మద్ ఉపాధ్యాయులు అబ్దుల్ గాఫార్, అబ్దుల్ కరీం, ఫారత్ బేగం, జరీనా బేగం పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవ తెలంగాణ-క్రిష్ణా

మండల పరిధిలోని హిందుపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల రూ.5లక్షల వ్యయంతో 125 మీటర్లు సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేసి, అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, గ్రామ అధ్యక్షుడు శంకర్ గౌడ్, సద్దాం, అంజనేయ, చాకలి శంకర్, నేరటి బసవరాజు పాల్గొన్నారు.

రాంపూర్‌లో సోషల్ వర్క్ విద్యార్థుల బృందం

నవ తెలంగాణ-నర్వ

పాలమూరు యూనివర్సిటీ ఎంఎస్‌డబ్ల్యూ అధ్యాపక బృందం డాక్టర్ పర్వతాలు, డాక్టర్ మాధురి మంగళవారం నర్వ మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పర్యటించి గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవనశైలి, ఇతర పరిస్థితులను గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీ సోషల్ వర్క్ విద్యార్థుల బృందం వివిధ సమస్యలైన తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయ పొలాల పరిశీలన, మూఢనమ్మకాలు, అంటరానితనం, బాల్య వివాహాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల సందర్శన, కుల వృత్తుల అభ్యున్నతితో పాటు విద్యార్థుల ఆధ్వర్యంలో రాంపూర్‌లో 3రోజులపాటు కొనసాగనున్న రూరల్ క్యాంపులో భాగంగా ఈ ప్రోగ్రాంలో గ్రామ భౌగోళిక స్వరూపంపై అవగాహన కోసం గ్రామంలో తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యి గ్రామ చిత్రపటాన్ని తయారు చేశారు.



అనంతరం దేవాలయాల ఆవశ్యకతపై గురించి గ్రామంలోని మఠాన్ని సందర్శించి అక్కడి విశేషాలు, విశిష్టతల గురించి మఠం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు గ్రామ మాజీవార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.